ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 12.09.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర శాసన సభ వర్షాకాల సమావేశాల్లో భాగంగా నేడు ఆరవ రోజు సభ ప్రారంభమైన వెంటనే మంత్రి శ్రీధర్ బాబు, ప్రజా విశ్వాసం చట్టం బిల్లును ప్రవేశపెట్టారు.

2. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలతో కూడిన క్యూర్ పరిధిని ఆధునిక సాంకేతికతతో అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

3. రాష్ట్రవ్యాప్తంగా వినాయక చవితికి ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి.

4. రాష్ట్రంలో ఈరోజు, రేపు విస్తారంగా వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

-----------------------------------------

**అసెంబ్లీ**

రాష్ట్ర శాసన సభ వర్షాకాల సమావేశాల్లో భాగంగా నేడు ఆరవ రోజు సభ ప్రారంభమైన వెంటనే మంత్రి శ్రీధర్ బాబు, ప్రజా విశ్వాసం చట్టం బిల్లును ప్రవేశపెట్టారు. దేశంలోని వివిధ మహా నగరాలు, పట్టణాల పరిస్థితి అధ్యయనం చేసిన తర్వాత పటిష్ట పాలన కోసం ఈ చట్టాన్ని తెచ్చామని మంత్రి చెప్పారు.

చిన్నపాటి నేరాలకు శిక్షలు తగ్గించి జరిమానా విధించేలా సవరణలు తీసుకొస్తున్నట్లు ఆయన చెప్పారు.

పాలనలో మరింత పారదర్శకత జవాబుదారీ తనం పెంచే విధంగా ఈ బిల్లును తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని చెరువులు, నాలాలు, నీటివనరుల ఆక్రమణలను ఎంత మాత్రం ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అక్రమణలదారులపై హైడ్రా చట్టపరంగా వ్యవహరిస్తుందని చెప్పారు. స్థలాలను ఆక్రమించుకని తర్వాత క్రమబద్దీకరించుకునే విధానానికి ఇక మీదట అవకాశం ఉండదని మంత్రి తెలిపారు. ప్రదానంగా రాజధాని హైదరాబాద్ లో అక్రమ కట్టడాల తరలింపునకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.
పౌరుల వాధనలు వినేందుకు అప్పీలేట్ అథారిటీని ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు.
హైదరాబాద్ నగరం అంటే కేవలం భవనాలు, ఫ్లైఓవర్లు కాదని, పచ్చదనం కూడా ప్రధానమని ఆయన అన్నారు. వాయు, జల, శబ్ద కాలుష్యాల నివారణకు మరిన్ని చర్యలు తీసుకోవలసిందని, ఇందుకు ప్రజ సహకారం అవసరమని అన్నారు. పర్యావరణం పచ్చదనం కోసం రాష్ట్ర బడ్జెట్ లో 10 శాతం కేటాయించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని శ్రీధర్ బాబు తెలిపారు. నాటిన మొక్కల్లో కనీసం 30 శాతమైన బతికేలా చర్యలు చేపట్టవలసిందని ఆయన అన్నారు.
విప్ ఆది శ్రీనివాస్, సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు, కాంగ్రెస్ సభ్యులు దానం నాగేందర్, బీజేపీ సభ్యులు పాయల్ శంకర్ ఈ చర్చలో పాల్గొన్నారు.

డెస్క్

---------------------------------

**శ్రీధర్ బాబు**

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలతో కూడిన క్యూర్ పరిధిని ఆధునిక సాంకేతికతతో అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా చట్టం తీసుకొస్తామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. 2090 లైడర్ సర్వే నెంబర్ లో ఇళ్లు, చెరువుల త్రిడి మ్యాపింగ్ చేపట్టినట్లు ఆయన చెప్పారు. వ్యాపార రుణాల మంజూరు విషయంలో

ఎదురయ్యే ఇబ్బందులను తొలగించేందుకు వివిధ చట్టాలకు సవరణలు తెస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. సవరించిన నిబంధనలపై కలెక్టర్లకు, వ్యాపారులకు విస్తృత అవగాహన కల్పిస్తామని ఆయన ఈ రోజు శాసనసభలో చెప్పారు. సులభతర వాణిజ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో 'ప్రజా విశ్వాస చట్టం'తీసుకవచ్చామని, దీని వల్ల చిన్న వ్యాపారులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.

**ఎంఎస్ఎం**

---------------------------------------

**శాసన మండలి**

రాష్ట్రాన్ని క్రీడాశక్తిగా తీర్చిదిద్దుతామని, క్రీడలను విద్యతో అనుసంధానం చేసి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేస్తామని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యంతో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన ఈరోజు శాసన మండలిలో చెప్పారు. యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి శాస్త్రీయ శిక్షణ ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని సభ్యులు బల్మూరి వెంకట నర్సింగరావు, మహేష్ కుమార్, శ్రీపాల్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

**ఎంఎస్ఎం**

-----------------------------------

బీఆర్ఎస్...మాక్ అసెంబ్లీ

భారత్ రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్యేలు తమ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్నారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు సభాపతిగా, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రిగా, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, గంగుల కమలాకర్ మంత్రులుగా వ్యవహరిస్తున్న ఈ సమావేశంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, 22ఏ అంశం, కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై చర్చిస్తున్నారు.

డెస్క్

--------------------------------

**వినాయక చవితి**

రాష్ట్రవ్యాప్తంగా ఎల్లుండి ప్రారంభమయ్యే గణపతి నవరాత్రులకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. హైదరాబాద్ ఖైరతాబాద్ లోని వినాయకుడి తొలుపూజకు రావాల్సిందింగా నిర్వాహకులు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు అహ్వాన పత్రికను అందజేశారు.

**డెస్క్**

--------------------------------

**వినాయక చవితి – వరంగల్**

పర్యావరణాన్ని కాపాడేలా వినాయకుడి మట్టి విగ్రహాలని ప్రోత్సహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత అధికారులకు సూచించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో వినాయక మండపాల ఏర్పాటును ఆమె ఈరోజు తనిఖీ చేశారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

**పీటీసీ – వరంగల్**

-------------------------------

**మంచిర్యాల**

వినాయక చవితిని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లాలో వినాయకుడి విగ్రహాలను ఏర్పాటుకు సంబంధించి నిర్వాహకులు పోలీసుల అనుంతి తీసుకోవడం తప్పనిసరి అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. అత్యవసర సమయాల్లో 112 నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు.

పీటీసీ -మంచిర్యాల

---------------------------------

గణేష్ ఉత్సవాలు..ట్రాఫిక్ ఆంక్షలు

ఎల్లుండి గణపతి నవరాత్రుల ప్రారంభాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లోని ఖైరాతాబాద్ పరిధిలో నేటి నుంచి ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి వచ్చాయి. ఈనెల 24వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని, ఖైరాతాబాద్ గణేష్ ను దర్శించుకొనేందుకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టినట్లు పోలీసులు చెప్పారు.

**డెస్క్**

------------------------------

వినాయక చవితి-వనపర్తి

వనపర్తి జిల్లాలో గణేష్ ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపంలో సీసీటీవీలను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి సూచించారు. మండపాలపై . డీజే లకు అనుమతి లేదని, రాత్రి పది గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు మైక్ లపాటలు పెట్టడం నిషిద్ధమని తెలిపారు.సిసిటీవీ కంట్రోల్ రూమ్ ను ఎస్పీ ప్రారంభించారు.

**పీటీసీ...వనపర్తి**

-----------------------------

మట్టి గణపతులు..ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ జిల్లాలో పంపిణీకి 2 వేల వినాయక మట్టి విగ్రహాలను రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అందచేసిందని జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి అబ్దుల్ నదీమ్ తెలిపారు. కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని ఆయన కోరారు.

**పీటీసీ...ఆసిఫాబాద్**

----------------------------

జాతీయ లోక్ అదాలత్ కరీంనగర్

దీర్ఘకాలం అపరష్కృతంగా ఉన్న కేసులను కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని కరీంనగర్ జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి శివ కుమార్ సూచించారు. రాజీ మార్గమే రాజ మార్గమని ప్రతి ఒక్క కక్షిదారుడు భావించాలని అన్నారు. కరీంనగర్ న్యాయ సేవా సదన్ కార్యాలయ జాతీయ లోక్ అదాలత్ లో ఆయన మాట్లాడుతూ....

బైట్ శివ కుమార్

పీటీసీ – కరీంనగర్

------------------------------------

వాతావరణం

రాష్ట్రంలో ఈ రోజు, రేపు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఒడిశా దక్షిణ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా, ఉమ్మడి ఆదిలాబాద్, ములుగు,మహబూబాబాద్, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, మిగతా జిల్లాల్లో ఒక మోస్తరు వానలు పడతాయని వివరించింది. అనేక ప్రాంతాల్లో ఉరుములు,మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని కూడా వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

**డెస్క్**

-----------------------

వర్షం..ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో ఈ ఉదయంతో ముగిసిన 24 గంటల్లో రాష్ట్రంలోనే అత్యధిక వర్షం 62.3 మిల్లీమీటర్లు నమోదయింది. జిల్లాలోని అన్ని మండలాల్లో ఈరోజు ఉదయం నుండి ఏకధాటిగా వర్షం కురుస్తోంది. తిర్యాని, కెరమెరి, వాంకిడి బెజ్జూర్, పెంచికల పేట, చింతల మానేపల్లి మండలాలలో పలుచోట్ల వాగులు, ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. రేపటి వరకు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేస్తూ జిల్లా కలెక్టర్ హరిత ఉత్తర్వులు జారీ చేశారు

కొమరం భీం, వట్టి వాగు ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి చేరుతుండడంతో ఏ క్షణంలోనైనా గేట్లు ఎత్తే అవకాశం ఉందని దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ ఈఈ గుణవంతరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**పీటీసీ...ఆసిఫాబాద్**

------------------------------

**మహబూబాబాద్**

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ఈ ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. గత కొన్ని రోజులుగా వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండిపోయే పంటలకు దీంతో ఉపశమనం లభిస్తోందని రైతుల హర్షం చేస్తున్నారు.

**పీటీసీ - మహబూబాబాద్**

-------------------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మాన్వాడ వద్ద గల మిడ్ మానేరులోకి ఎల్లంపల్లి నుంచి లక్ష్మీపూర్ గాయత్రీ పంప్ హౌస్ ద్వారా 1709 క్యూసెక్కులు వస్తోందని, 170 క్యూసెక్కులు ఔట్ ఫ్లో కొనసాగుతుందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 21.378 టీఎంసీల మేర నీరు చేరుకుందని అధికారులు తెలిపారు.

**పీటీసీ - రాజన్న సిరిసిల్ల జిల్లా**

-------------------------

చేయూత దరఖాస్తులు

రాష్ట్రంలో చేయూత పింఛన్ దరఖాస్తుల గడువును ప్రభుత్వం ఈ నెల 15వ తేదీ వరకు వరకు పొడిగించింది. ధ్రువీకరణ పత్రాలు పొందడంలో జాప్యం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. ధ్రువీకరణ పత్రాలతో నిమిత్తం లేకుండా మొదట దరఖాస్తులు సమర్పించి, పరిశీలన సమయంలో వాటిని అందచేయాలని ప్రభుత్వం సూచించింది.

డెస్క్

-----------------------------

అంగన్ వాడీ

నిర్మల్ జిల్లాలో 89 అంగన్వాడీ ఉద్యోగ ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి వినూత్న తెలిపారు. ఈనెల 15వ తేదీనుంచి 30 వ తేదీ వరకు అన్ లైన్ లో దరఖాస్తులు సమర్పించాలన్నారు.

పీటీసీ...నిర్మల్

-------------------------

కుట్టు మిషన్లకు దరఖాస్తులు

సంగారెడ్డి జిల్లాలోని బీసీ మహిళలకు 'ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ల పంపిణీ పథకం కోసం అర్హులైన వారు ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.

పీటీసీ - సంగారెడ్డి

---------------------------